# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం — తెలుగు దినపత్రిక

సంపుటి : 02 | సంచిక : 74 | శుక్రవారం | 12-12-2025 | పేజీలు : 4 | వెల : 4/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలంగాణ సూర్యాపేట్ జిల్లా తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

రిపోర్టర్లు కావలెను

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


# తెలంగాణ బీజేపీ ఎంపీలపై మోదీ ఆగ్రహం!



గత కొన్నేళ్లుగా తెలంగాణలో బీజేపీ బలం పెరుగుతోంది. అయితే 8 మంది ఎంపీలున్నా ప్రతిపక్ష పాత్ర సరిగా లేదని ప్రధాని మోదీ అసంతృప్తి వ్యక్తం చేశారు. విభేదాలు విడిచి.. ఎంపీలు సమష్టిగా పనిచేయాలని సూచించారు. సోషల్ మీడియాలో చురుగ్గా ఉండాలని చెప్పారు. ఈ విషయంలో అసదుద్దీన్ ఓవైసీ టీమ్ బాగుందని ప్రశంసించారు. ఈ మేరకు ఏపీ, తెలంగాణ, అండమాన్ ఎన్డీఏ కూటమి ఎంపీలతో అల్పాహార విందులో పాల్గొన్నారు ప్రధాని మోదీ. గత కొన్నేళ్లుగా తెలంగాణలో బీజేపీకి బలం పెరుగుతోంది. కేవలం ఒక్క ఎమ్మెల్యే నుంచి ఎనిమిది మంది ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు. తెలంగాణ నుంచి 8 మంది ఎంపీలతో పార్లమెంట్‌లోనూ గణనీయమైన ప్రాతినిధ్యం ఉంది. అయినా పార్టీ రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్ర సరిగా పోషించడం లేదు. ఈ మాట స్వయంగా ప్రధాని నరేంద్ర మోదీ నోటి నుంచి వచ్చింది. రాష్ట్రంలో బీజేపీకి ఎంపీలు ఉన్నా.. సరైన ప్రతిపక్ష పాత్ర పోషించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో పార్టీ ఎందుకు వెనుకబడిందని ఎంపీలను ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉన్నా.. వెనకబడటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకనైనా పార్టీలో అరంతర్గ విబేధాలు వీడి.. సమష్టిగా పనిచేయాలని చెప్పారు. రాష్ట్రంలో పార్టీ గ్రాఫ్ పెరిగేలా కృషి చేయాలని ఏంపీలకు సూచించారు. ఈ క్రమంలో అసదుద్దీన్ ఓవైసీని ఉదహరించిన ప్రధాని మోదీ.. ఆయన సోషల్ మీడియా టీమ్ యాక్టివ్‌గా పనిచేస్తోందని కితాబిచ్చారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అండమాన్ ఎన్డీఏ ఎంపీలతో ప్రధాని మోదీ గురువారం (డిసెంబర్ 11) అల్పాహార విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రధాని మోదీ.. ఎంపీలు తీరు మార్చుకోవాలిని సూచించారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండాలని చెప్పారు. కాగా, ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు పాలన బాగుందని కొనియాడారు. అందుకే ఆ రాష్ట్రానికి పెట్టుబడులు ఎక్కువగా వస్తున్నాయన్నారు. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్, ఆయన పార్టీ సోషల్ మీడియాలో చేస్తున్న విమర్శలకు కూడా బీజేపీ దీటుగా కౌంటర్ ఇవ్వాలని సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతో సరిసమానంగా.. బీజేపీకి ఎంపీలు ఉన్నారు. కానీ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో బీజేపీ ఎంపీలు విఫలం అవుతున్నారనే విమర్శలు ఈ మధ్య కాలంలో ఎక్కువ వస్తున్నాయి. పార్టీ బలోపేతం విషయంలోనూ రాష్ట్రంలోని పార్టీ పెద్దలు పెద్దగా దృష్టి పెట్టడం లేదని విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ క్లాస్‌తో ఎంపీల పనితీరులో ఏమైనా మార్పులు చోటుచేసుకుంటాయో లేదో వేచి చూడాలి.

# ఎన్నికల్లో ప్రచారం స్పీడ్ పెంచిన కాంగ్రెస్




- ఎర్రవరం గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రచారం స్పీడ్ పెంచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి.
- కత్తెర గుర్తుపై ఓటు వేసి రావుల భవాని వెంకటేశ్వర్లు ను గెలిపించాలని ప్రచారం.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, ఎర్రవరం. డిసెంబర్ 11 ( గురునాథం జిల్లా బ్యూరో) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండల పరిధిలోని ఎర్రవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రావుల భవాని వెంకటేశ్వర్లు గెలిపించాలంటూ గ్రామంలో పలు వార్డులలో వార్డు మెంబర్లుతో కలసి ఓట్లను అభ్యర్థించారు. గురువారం పెద్ద ఎత్తున ముమ్మర ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ అభ్యర్థి భవాని మాట్లాడుతూ కత్తెర గుర్తుపై ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేసి గ్రామాభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో అర్హులై పెన్షన్ రాని వారు కొత్త పెన్షన్ దారుల దరఖాస్తులు చేసుకోగానే అధికారులతో మాట్లాడి ఇప్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రైతులు పొలాలకు వెళ్లేందుకు డొంక రోడ్ల నిర్మాణం, గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణం, అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేయించి ఎమ్మెల్యే సహాయ సహకారాలతో ఇప్పిస్తానని తెలిపారు . గ్రామంలో ప్రధాన సమస్యలను ఎజెండాగా తీసుకొని గ్రామ పెద్దలతో చర్చించి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోతానని అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో యువత, గ్రామ పెద్దలు, ప్రజలలో మంచి స్పందన వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారాన్ని స్పీడ్ పెంచిన కాంగ్రెస్

ప్రచారాన్ని స్పీడ్ పెంచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పిడమర్తి జానమ్మ బుచ్చాలు.
గ్రామ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, గణపవరం. డిసెంబర్ 11 ( గురునాథం జిల్లా బ్యూరో) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండల పరిధిలోని గణపవరం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచి అభ్యర్థి పిడమర్తి జానమ్మ బుజ్జాలు గురువారం ఎన్నికల ప్రచారాన్ని స్పీడ్ పెంచారు. వార్డులలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ ఉంగరం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి అఖండ ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు అందించే సమక్షేమ పథకాలను ప్రతి ఇంటికి అందించే బాధ్యత తీసుకొని పేద ప్రజలను ఆదుకుంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన 12 వార్డులలో సభ్యులను గెలిపించాలని ఆమె కోరారు . ఈ కార్యక్రమంలో కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాంరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నాగ ప్రసాద్, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ ఇర్ల నరసింహారెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మౌలానా, పిడమర్తి వెంకటేశ్వర్లు, పిడమర్తి నారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోతు కృష్ణ ఏకగ్రీవం.

శీతల తండా గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోతు కృష్ణ ఏకగ్రీవం.



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, శీతల తండ. డిసెంబర్ 11 ( గురునాథం జిల్లా బ్యూరో) శీతల తండా గ్రామాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొని చరిత్ర తిరగరాసిన గ్రామ ప్రజలు. సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం చిలుకూరు మండల పరిధిలోని శీతల తండా గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోతు కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గ్రామములో మంచి వ్యక్తి కావడంతో పండుగ వాతావరణం నెలకొని ఉంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శీతల తండా గ్రామపంచాయతీ సర్పంచిగా ఎన్నిక అయ్యేందుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసనసభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి లకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపాడు. గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా నాయకులు నన్ను ఏకగ్రీవంగా ఎన్నికకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే గ్రామములో నెలకొని ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి ప్రజలను కలుపుకొని భాగస్వామ్యం చేస్తూ కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో గతంలో అనేక సేవా కార్యక్రమాలు, కరోనా సమయంలో గ్రామస్తులకు కల్పిస్తూ నిత్యవసర సరుకులు కూరగాయలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మహిళలకు కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేశానని గుర్తు చేశాడు. విద్యార్థులకు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీచేశానని దీనితోపాటు నిరుపేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశానని తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలు అభివృద్ధికి మంత్రి, ఎమ్మెల్యే సహకారంతో పెద్ద ఎత్తున నిధులను తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ మాజీ సర్పంచి తేజవతి, దూదియా, ఇస్లావత్ భాష ఇస్లావత్తు సక్రు మల్సూర్, లచ్చిరాం, అర్జున్ నాయక్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, అనిల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా.



గుడిబండ గ్రామ సర్పంచ్ గా నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా.
పులి వెంకటేశ్వర్లు.

క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, గుడిబండ. డిసెంబర్ 11 ( గురునాథం జిల్లా బ్యూరో) సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మండల పరిధిలోని గుడిబండ గ్రామ పంచాయతీ ఎన్నికల్లోసర్పంచ్ గా నన్ను అత్యధిక మెజార్టీ తో గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పులి వెంకటేశ్వర్లు గ్రామ పంచాయతీ ఓటర్లను చేతులు జోడించి అభ్యర్థించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నాకు కేటాయించిన "లేడీస్ పర్స్" గుర్తుపై అమూల్యమైన ఓటు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల మంత్రి నలమాధ ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు నలమాధ పద్మావతి రెడ్డి పూర్తి సహాయ సహకారాలతో పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి గ్రామంలో గ్రామంలోని ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాట ఇస్తున్న తెలిపారు. పోలీస్ డిపార్ట్మెంట్లో ఉన్నత ఉద్యోగాన్ని వదిలిపెట్టి మొట్టమొదటి సారిగా మీ ముందుకు సర్పంచ్ అభ్యర్థిగా వస్తున్న ఒక్కసారి అవకాశం ఇవ్వండి. అభివృద్ధి చేసి చూపిస్తాని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన 12 వార్డులలో సభ్యులను గెలిపించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూమాటి నాగిరెడ్డి, కుక్కడపు నాగరాజు, కూరుగుంట్ల శ్రీనివాసరెడ్డి, ఎన్ ప్రసాద్ రెడ్డి, బిక్షం, నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మలక్‌పేటలో భారీ చోరి..

హైదరాబాద్ నగరంలో దొంగలు చెలరేగిపోతున్నారు. ముఖ్యంగా విదేశాల నుంచి ఇక్కడకు ఉపాధి నిమిత్తం వచ్చిన వారు.. సందు చూసుకుని అందినకాడికి దండుకుని పరారవుతున్నారు. మరీ ముఖ్యంగా నగరంలో నేపాలీల ముఠాలు రెచ్చిపోతున్నాయి. తాజాగా మలక్‌పేటలో భారీ చోరి వెలుగు చూసింది. ఓ వ్యక్తి టూర్‌కి వెళ్లి వచ్చేలోపు అతడి ఇంట్లో ఉన్న రూ.50 లక్షల నగదు, 30 తులాల బంగారం, 40 తులాల వెండి కాజేశారు కేటుగాళ్లు. గత కొంతకాలంగా హైదరాబాద్‌లో నేపాలీ ముఠాల దొంగతనాలు కలకలం సృష్టిస్తున్నాయి. కొన్ని రోజుల క్రితం కార్ఖానాలో ఒక

2

# రైల్వే ప్రయాణికులకు బిగ్ అలర్ట్..

మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనుల కారణంగా.. నేటి నుంచి ఒకటో నంబర్ ప్లాట్‌ఫాం అందుబాటులో ఉండదని రైల్వే అధికారులు తెలిపారు. పాత భవనం తొలగింపు, లూప్‌లైన్ల విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రైల్వే ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి, తమ రైళ్లు రెండు, మూడో ప్లాట్‌ఫామ్‌లపై మాత్రమే ఆగుతాయని గుర్తించాలి. డెమూ, విశాఖపట్నం, బెంగళూరు, జైపూర్ వంటి అనేక ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్లాట్‌ఫాం నం. 1 లో ఆగకుండా దారి మళ్లించారు. తెలంగాణలోని మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ, విస్తరణ పనులు

2

## మలక్‌పేటలో భారీ చోరి..



హైదరాబాద్ నగరంలో దొంగలు చెలరేగిపోతున్నారు. ముఖ్యంగా విదేశాల నుంచి ఇక్కడకు ఉపాధి నిమిత్తం వచ్చిన వారు.. సందు చూసుకుని అందినకాడికి దండుకుని పరారవుతున్నారు. మరీ ముఖ్యంగా నగరంలో నేపాలీల ముఠాలు రెచ్చిపోతున్నాయి. తాజాగా మలక్‌పేటలో భారీ చోరి వెలుగు చూసింది. ఓ వ్యక్తి టూర్‌కి వెళ్లి వచ్చేలోపు అతడి ఇంట్లో ఉన్న రూ.50 లక్షల నగదు, 30 తులాల బంగారం, 40 తులాల వెండి కాజేశారు కేటుగాళ్లు. గత కొంతకాలంగా హైదరాబాద్‌లో నేపాలీ ముఠాల దొంగతనాలు కలకలం సృష్టిస్తున్నాయి. కొన్ని రోజుల క్రితం కార్ఖానాలో ఒక మాజీ ఆర్మీ మేజర్ ఇంట్లో దొంగతనం జరిగిన సంగతి తెలిసిందే. ఈ చోరీకి పాల్పడిన ముఠాను తాజాగా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈముఠా దేశం వదిలి పారిపోతుండగా.. వీరి గురించి సమాచారం తెలుసుకున్న పోలీసులు చాకచక్యంగా వారిని పట్టుకుని అరెస్ట్ చేశారు. ఇదిలా ఉండగా మలక్‌పేటలో మరో భారీ దొంగతనం వెలుగు చూసింది. టూర్‌కి వెళ్లిన ఓ వ్యక్తి తిరిగి వచ్చే సరికి ఇంట్లో ఉన్న 50 లక్షల రూపాయల నగదు, 40 తులాల వెండి, 30 తులాల బంగారాన్ని చోరి చేశారు దొంగలు. నవంబర్ 25న జరిగిన ఈ దొంగతనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.మలక్‌పేట, మానస రెసిడెన్సీలో 102 ఫ్లాట్□లో వెంకటరమణ అనే వ్యక్తి నివాసం ఉంటున్నారు. ఈక్రమంలో గత నెల చివరిలో అతడు టూర్‌కి వెళ్లారు. వెంకటరమణ ఊరేళ్లిన విషయం గమనించిన దొంగలు అతడి ఇంట్లో చోరీకి ప్లాన్ చేశారు. దీనిలో భాగంగా ఇంటి వెనక తలుపులు పగలకొట్టి లోపలికి ప్రవేశించారు. ఆ తర్వాత వెంకటరమణ ఇంట్లో దాచిన రూ.50 లక్షల నగదు, 30 తులాల బంగారం, 40 తులాల వెండి కాజేశారు. టూర్ నుంచి తిరిగి వచ్చిన వెంకటరమణ ఇంట్లోకి వెళ్లి చూడగా.. నగదు, బంగారం కనిపించలేదు. దీంతో వెంటనే పోలీసులను ఆశ్రయించారు. నవంబర్ 25న ఈ దొంగతనం జరిగిందని పోలీసులకు తెలిపాడు వెంకటరమణ. అలానే తమ ఇంట్లో దొంగతనం జరిగిన నాటి నుంచి ఇక్కడ పని చేసే నేపాల్‌కు చెందిన వాచ్‌మెన్ అర్జున్ కనిపించడం లేదని.. అతడి మీదకు తమకు అనుమానం ఉందని పోలీసులకు వెల్లడించారు. అతడు ఇక్కడ పనిలో చేరి 5 నెలలు అవుతుందని.. చోరీ జరిగిన నాటి నుంచి అతడు కనిపించడం లేదన్నారు. కేసు నమోదు చేసిన మలక్‌పేట పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఈసందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ఈమధ్య కాలంలో నగరంలో నేపాలీల ఆగడాలు ఎక్కువయ్యాయని తెలిపారు. వారిని పనిలో పెట్టుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. ఏదైన పని నిమిత్తం ఇంటి నుంచి వెళ్లినప్పుడు ఇంట్లో నగదు, బంగారం పెట్టకుండా.. బ్యాంకులో దాచుకోవాలని సూచిస్తున్నారు. సీసీటీవీలు ఏర్పాటు చేసుకుని.. నిత్యం ఇంటిని పర్యవేక్షిస్తుండాలని తెలిపారు.

## రైల్వే ప్రయాణికులకు బిగ్ అలర్ట్..



మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనుల కారణంగా.. నేటి నుంచి ఒకటో నంబర్ ప్లాట్‌ఫాం అందుబాటులో ఉండదని రైల్వే అధికారులు తెలిపారు. పాత భవనం తొలగింపు, లూప్‌లైన్ల విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రైల్వే ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి, తమ రైళ్లు రెండు, మూడో ప్లాట్‌ఫామ్‌లపై మాత్రమే ఆగుతాయని గుర్తించాలి. డెమూ, విశాఖపట్నం, బెంగళూరు, జైపూర్ వంటి అనేక ఎక్స్‌ప్రెస్ రైళ్లు ప్లాట్‌ఫాం నం. 1 లో ఆగకుండా దారి మళ్లించారు. తెలంగాణలోని మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ, విస్తరణ పనులు వేగవంతం కావడంతో రైల్వే అధికారులు ఒక కీలక మార్పును ప్రకటించారు. గురువారం (డిసెంబర్ 11) నుంచి ఒకటో నంబర్ ప్లాట్‌ఫాం తాత్కాలికంగా అందుబాటులో ఉండదని రైల్వే అధికారులు తెలిపారు. ఈ మార్పు వల్ల ప్రయాణికుల ప్రణాళికలలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు అధికారులు ఈ వివరాలను ముందుగానే తెలియజేశారు.మహబూబ్‌నగర్ స్టేషన్‌ను ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పాత, పురాతన భవనాన్ని పూర్తిగా తొలగించడం... స్టేషన్‌లో లూప్‌లైన్ల విస్తరణ పనులు చేపట్టడం వంటి ముఖ్యమైన నిర్మాణాలు జరుగుతున్నాయి. ఈ పనుల కోసమే ప్లాట్‌ఫాం నం. 1 లో రైళ్లు నిలపడాన్ని తాత్కాలికంగా రద్దు చేశారు. నూతన స్టేషన్ భవనం పూర్తిగా నిర్మాణమయ్యే వరకు.. ప్రయాణికులకు రెండు, మూడో నంబర్ ప్లాట్‌ఫామ్‌లు మాత్రమే అందుబాటులో ఉండనున్నాయి. దీనికి అనుగుణంగా రైళ్ల రాకపోకల్లో మార్పులు చేశారు. ఇప్పటికే టికెట్ బుకింగ్ కౌంటర్, విచారణ కౌంటర్ , రిజర్వేషన్ కౌంటర్ల ను స్టేషన్‌లోని వేర్వేరు భవనాల్లో తాత్కాలికంగా నిర్వహిస్తున్నారు. ఒకటో నంబర్ ప్లాట్‌ఫాం రద్దు కావడంతో.. సాధారణంగా ఆ ప్లాట్‌ఫాంపై ఆగే అనేక ముఖ్యమైన రైళ్లన్నీ తాత్కాలికంగా రెండు, మూడో ప్లాట్‌ఫామ్‌లపైకి మళ్లించారు.రైల్వే ప్రయాణికులు తమ ప్రయాణానికి ముందు తమ రైలు ఏ ప్లాట్‌ఫాంపైకి వస్తుందో ఖచ్చితంగా తెలుసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఉదయం 6.40 గంటలకు మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభమయ్యే డెమూ రైలు, అలాగే రాజ్‌కోట్, విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్‌లు ఇకపై ఒకటో నంబరులో ఆగవు.దీనిలో కర్నూలు వైపు వెళ్లే ముఖ్య రైళ్లయిన గుంతకల్, తిరుపతి, బెంగళూరు, మైసూర్, చిత్తూరు, రాయచూర్, కోయంబత్తూర్, యశ్వంత్‌పూర్, మధురై, వాస్కోడగామ, గుంటూరు, చెన్నై చెంగల్పట్టు, నాగర్‌కోయల్, రామేశ్వరం ఎక్స్‌ప్రెస్‌లు. కాచిగూడ వైపు నడిచే హజ్రత్ నిజాముద్దీన్, జైపూర్, అమరావతి, ఓకా, లక్నో, కోర్బా, అకోలా వంటి ముఖ్య ఎక్స్‌ప్రెస్‌లు కూడా రెండు, మూడు ప్లాట్‌ఫామ్‌లపైకి మళ్లించారు. ప్రయాణికులు తమ రైలు ప్లాట్‌ఫాం విషయంలో చివరి నిమిషంలో ఎటువంటి గందరగోళానికి గురికాకుండా ఉండేందుకు, స్టేషన్‌లోని అనౌన్స్‌మెంట్‌లను జాగ్రత్తగా వినాలని అధికారులు సూచించారు.

## ఓటు ప్రాధాన్యత తెలిపే ఫలితాలు ఇవి..



ప్రజాస్వామ్యంలో ఒక్క ఓటు ఎంతో కీలకం. తెలంగాణలో తాజాగా వెలువడిన సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఈ ఓటు విలువను నిరూపించాయి. తొలి విడత పోలింగ్‌లో అనేకచోట్ల ఫలితాలు ఉత్కంఠభరితంగా వచ్చాయి. మహబూబాబాద్‌లో 9 ఓట్ల తేడాతో.. జగిత్యాలలో 12 ఓట్ల తేడాతో అభ్యర్థులు గెలుపొందారు. యాదాద్రి భువనగిరిలో కూడా కాంగ్రెస్ అభ్యర్థి కేవలం 14 ఓట్ల స్వల్ప తేడాతో విజయం సాధించారు. ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన ప్రాధాన్యతను ఈ ఫలితాలు స్పష్టం చేశాయి. క్రికెట్‌లో ఒక్క పరుగు తేడాతో గెలుపు ఓటములు తారుమారు అయిన సందర్భాలు అనేకం. ఒక్క పరుగు కూడా ఎంత ముఖ్యమూ.. ప్రజాస్వామ్యంలో కూడా ఒక్క ఓటు అంతే శక్తిమంతమైనది. మనం నిర్లక్ష్యం చేసే ఆ ఒక్క ఓటే.. ఒక ప్రతినిధి భవిష్యత్తును.. తద్వారా ఆ ప్రాంత అభివృద్ధి గతిని నిర్ణయించగలదు. తెలంగాణలో తాజాగా జరిగిన సర్పంచ్ ఎన్నికల ఫలితాలు ఈ ఓటు విలువను మరోసారి స్పష్టం చేశాయి.స్వల్ప ఓట్ల తేడాతో ఉత్కంఠ..తెలంగాణ రాష్ట్రంలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ విజయవంతంగా ముగియగా.. ఫలితాలు ఆసక్తికరంగా వస్తున్నాయి. మొత్తం 4,236 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగాల్సి ఉండగా.. 395 సర్పంచ్ పదవులు ఏకగ్రీవమయ్యాయి. మిగిలిన 3,834 గ్రామ పంచాయతీలకు పోలింగ్ నిర్వహించారు. ఫలితాలు పలుచోట్ల అభ్యర్థుల మధ్య టఫ్ ఫైట్‌ను చూపించాయి.హన్మకొండ జిల్లా ఆరేపల్లిలో అభ్యర్థి పి. స్రవంతి కేవలం 4 ఓట్ల స్వల్ప తేడాతో విజయం సాధించారు. అదేవిధంగా.. కామారెడ్డి జిల్లా ర్యాగట్లపల్లిలో భాగ్యమ్మ అనే అభ్యర్థి 5 ఓట్ల తేడాతో గెలుపొందారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం, చీన్యా తండాలో బీఆర్ఎస్ బలపరిచిన జాటోత్ హరిచంద్.. కేవలం 9 ఓట్ల స్వల్ప తేడాతో విజయం సాధించారు. అదే విధంగా.. జగిత్యాల జిల్లా , తిమ్మాపూర్‌లో బీఆర్ఎస్ బలపరిచిన మెగావత్ లత.. కేవలం 12 ఓట్ల తేడాతో విజయం సాధించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో అధికార కాంగ్రెస్ పార్టీ బోణీ కొట్టింది. ఆలేరు మండలంలోని కందిగడ్డతండా గ్రామంలో మాలోతు బోరిలాల్ నాయక్.. కేవలం 14 ఓట్ల తేడాతో సర్పంచ్ పీఠాన్ని ఈ ఫలితాలను పరిశీలిస్తే.. ఓట్లు పడకపోయినా పెద్దగా తేడా ఉండదు అనుకునే ఆలోచన ఎంత తప్పో అర్థమవుతుంది. కేవలం ఒక్క ఓటు అటు ఇటు అయినా.. ఆ గ్రామానికి ప్రాతినిధ్యం వహించే నాయకుడు మారేవాడు. ఓటర్లు తమ హక్కును వినియోగించుకోవడంలో ఎంత జాగ్రత్తగా ఉండాలో ఈ ఫలితాలు ఉదాహరణగా నిలుస్తున్నాయి. ఓటు వేయడానికి బద్ధకించిన ప్రతి ఒక్కరూ.. ఈ స్వల్ప తేడాల ఫలితాలను చూసి, భవిష్యత్తులో తమ ఓటును ఖచ్చితంగా వినియోగించుకోవాలనే సందేశాన్ని ఈ ఎన్నికలు ఇచ్చాయి. ఈ తొలి విడత ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే.. గెలిచిన సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామాల్లోనే ఉపసర్పంచ్‌ను కూడా ఎన్నుకోవడం జరుగుతుంది. ఈ ప్రక్రియతో గ్రామాల్లో పాలన త్వరగా ప్రారంభమవుతుంది. సర్పంచ్ ఉప సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన వారికి నెల నెలా ఎంత శాలరీ వస్తుందో తెలుసుకోవాలంటే.. ఇక్కడ క్లిక్ చేసి తెలుసుకోండి.

## పెట్రోల్ కొట్టే టైంలో రీడింగ్‌లో జీరో మాత్రమే చూస్తున్నారా..?


పెట్రోల్ బంకుల్లో కేవలం 'జీరో రీడింగ్' మాత్రమే చూస్తే సరిపోదు.. పెట్రోల్‌లో జరిగే కల్తీ మోసాన్ని నివారించడానికి 'డెన్సిటీ' విలువను తప్పక తనిఖీ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. పెట్రోల్‌లో పామాయిల్ లేదా ఎక్కువ ఇథనాల్ కలపడం వల్ల దాని పరిమాణం పెరిగినా.. నాణ్యత తగ్గుతుంది పెట్రోల్ డెన్సిటీ.. 720 నుండి 775 వరకు ఉండాలి. డీజిల్ డెన్సిటీ.. 820 నుండి 870 వరకు ఉండాలి. ఈ పరిమితులకు మించి ఉంటే.. ఆ ఇంధనం కల్తీ చేయబడినది అని అర్థం చేసుకోవాలి. సాధారణంగా వాహనదారులు పెట్రోల్ బంకుకు వెళ్లినప్పుడు.. తమకు సరైన పరిమాణంలో ఇంధనం లభిస్తుందో లేదో నిర్ధారించుకోవడానికి రీడింగ్ జీరోను చూస్తారు. అంతే కాదు.. పెట్రోల్ కొంటే వారు కూడా జీరో చూసుకోండి అని చెపుతారు. జీరో నుంచి ప్రారంభించడం మోసాలను అరికడుతుందని నమ్ముతారు. అయితే.. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. కేవలం జీరో రీడింగ్ చూడటంతోనే మీ పని పూర్తయినట్లు కాదు. ఎందుకంటే.. అసలు పెట్రోల్ నాణ్యత విషయంలో జరిగే మోసం వేరే స్థాయిలో ఉంటుంది. ఈ మోసాన్ని గుర్తించాలంటే.. ఇప్పటి నుంచి జీరో రీడింగ్‌తో పాటు, దాని కింద కనిపించే 'డెన్సిటీ' విలువను కూడా తప్పనిసరిగా తనిఖీ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

### పెట్రోల్‌లో కల్తీ మోసం..




కొన్ని పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ లేదా డీజిల్ కొట్టించుకున్నప్పుడు మీ వాహనం మైలేజీ తక్కువగా వచ్చి, రెండు మూడు రోజులకే అయిపోతుండగా.. వేరే బంకుల్లో పట్టిస్తే నాలుగు నుంచి ఐదు రోజులు వస్తుందని మీరు గమనించి ఉండవచ్చు. దీని వెనుక ఉన్న ప్రధాన కారణం.. ఇంధనంలో కల్తీ చేయడమే. పెట్రోల్ బంకు యజమానులు, ముఖ్యంగా మోసాలకు పాల్పడేవారు.. పెట్రోల్‌లో పామాయిల్‌ను లేదా ఎక్కువ మొత్తంలో ఇథనాల్‌ను కలుపుతున్నారు. ఇలా కల్తీ చేయడం వల్ల పెట్రోల్ పరిమాణం పెరుగుతుంది. దీంతో వారు తక్కువ నాణ్యత గల ఎక్కువ పెట్రోల్‌ను అధిక ధరకు అమ్మి, అక్రమంగా లాభాలు గడిస్తున్నారు. ఈ కల్తీ ఇంధనం వల్ల వాహనంలో ఇంజిన్ సామర్థ్యం తగ్గిపోతుంది, మైలేజీ పడిపోతుంది .. క్రమంగా ఇంజిన్‌కు నష్టం వాటిల్లి, బండి తరచూ రిపేర్‌కు వెళ్లాల్సి వస్తుంది. పెట్రోల్ బంకు యజమానులు చేసే ఈ మోసాన్ని మనం సులభంగా కనిపెట్టవచ్చు. డెన్సిటీ అనేది ఇంధనం సాంద్రతను తెలియజేస్తుంది. ఈ సాంద్రతకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన పరిమితులు ఉన్నాయి.నాణ్యమైన పెట్రోల్ డెన్సిటీ 720 నుంచి 775 మధ్య మాత్రమే ఉండాలి. నాణ్యమైన డీజిల్ డెన్సిటీ 820 నుంచి 870 మధ్య మాత్రమే ఉండాలి. మీరు ఇంధనం కొట్టించుకునేటప్పుడు డిస్ప్లేపై జీరో రీడింగ్‌తో పాటు.. దాని కింద కనిపించే ఈ డెన్సిటీ విలువను తప్పనిసరిగా చూడాలి. ఒకవేళ డెన్సిటీ విలువ నిర్దేశిత పరిమితుల కంటే ఎక్కువ ఉన్నా.. తక్కువ ఉన్నా, ఆ పెట్రోల్ కల్తీ చేయబడిందని లేదా నాణ్యమైనది కాదని నిపుణులు చెబుతున్నారు. అటువంటి బంకు నుంచి ఇంధనాన్ని తీసుకోకుండా వెంటనే వేరే బంకుకు వెళ్లాలని వారు సూచిస్తున్నారు. ఈ సులభమైన చిట్కాను పాటించడం ద్వారా వాహనదారులు మోసాల నుంచి తమను తాము కాపాడుకోవచ్చు.

## పాలలో ఒక్కపొడి కలిపి తాగితే



నేటి బిజీ కాలంలో చాలా మంది ఎన్నో సమస్యలతో బాధపడుతున్నారు. ఒత్తిడి పెరగడం, నిద్ర సమస్యలు ఇలా ఒకటేవిటి ఎన్నో సమస్యలతో బాధపడుతున్నారు. అలాంటి వారు డైట్‌లో సరైన ఫుడ్స్‌ని యాడ్ చేసుకోవడం వల్ల ఆ సమస్యలన్నింటినీ దూరం చేసుకోవడానికి హెల్ప్ అవుతుంది. అలాంటివాటిలో ఒకటే అశ్వగంధ. ఆయుర్వేద మూలికల్లో ఒకటైన అశ్వగంధని వాడడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి.అశ్వగంధని వాడడం వల్ల ఒత్తిడి తగ్గడం దగ్గర్నుంచీ బ్రెయిన్‌ని కూల్ చేసి రక్తపోటుని తగ్గిస్తుంది. ఇమ్యూనిటీ బలంగా చేసే గుణాలు అశ్వగంధకి చాలానే ఉన్నాయి. దీనిని మనం ఏదో ఒక రూపంలో తీసుకోవడం వల్ల ఆందోళన, నిద్రలేమి, ఒత్తిడి వంటి సమస్యలు తగ్గుతాయి. అంతేకాకుండా ఉబ్బసం తగ్గి అథ్లెటిక్ పనితీరు పెరుగుతుంది. వెన్నునొప్పి ఇతర సమస్యలు తగ్గుతాయి కూడా. ఈ నేపథ్యంలోనే దీనిని ఎలా తాగాలి. తాగితే ఏం సమస్యలు దూరమవుతాయో లాంటి వివరాలన్నీ చెబుతున్నారు న్యూట్రిషనిస్ట్ రాజమణి పటేల్. అవేంటంటే

## రైతులకు శుభవార్త



కేంద్ర సహకారం లేకపోయినా.. రాష్ట్రంలోని మొక్కజొన్న రైతులు నష్టపోకుండా ఉండేందుకు తెలంగాణ ప్రభుత్వమే పంట సేకరణ చేపట్టింది. ఇప్పటివరకు సేకరించిన 2.45 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నకు సంబంధించిన మొత్తాన్ని నేటి నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. దీని ద్వారా 55,904 మంది రైతులు లబ్ధి పొందనున్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా, మొత్తం రూ. 588 కోట్లు నేరుగా బ్యాంక్ ఖాతాలలో జమ కానున్నాయి. రైతు సంక్షేమమే తమ మొదటి ప్రాధాన్యత అని మంత్రి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని మొక్కజొన్న రైతన్నలకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఊరట కల్పించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం లభించనప్పటికీ.. రాష్ట్రంలోని రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వమే చొరవ తీసుకుని పంట సేకరణ చేపట్టింది. తాజాగా.. కొనుగోలు చేసిన మొక్కజొన్నకు సంబంధించిన మొత్తాన్ని రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేటి నుంచి జమ చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ చెల్లింపుల ద్వారా మొత్తం 55,904 మంది రైతులు నేరుగా లబ్ధి పొందనున్నారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుంచి 2.45 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను సేకరించింది. ఇది రాష్ట్రంలో మొక్కజొన్న పండించే రైతులకు పెద్ద ఆసరా. సేకరించిన ధాన్యానికి గాను మొత్తం రూ. 588 కోట్లు నేటి నుంచి రైతుల ఖాతాలలో ప్రత్యక్షంగా జమ చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతు సంక్షేమం పట్ల దానికున్న చిత్తశుద్ధిని తెలియజేస్తోంది. మొక్కజొన్న సేకరణ విషయంలో కేంద్రం నుంచి మద్దతు లభించకపోవడం, మార్కెట్‌లో ధరలు పడిపోవడం వంటి సవాళ్లు ఎదురైనా.. రాష్ట్ర ప్రభుత్వమే మొత్తం భారాన్ని మోయాలని నిర్ణయించుకుంది.




# పాపం సంజూ శాంసన్..



దక్షిణాఫ్రికాతో జరుగుతున్న రెండో టీ20 మ్యాచ్‌లో టీమిండియా టాస్ గెలిచింది. ముల్లాన్‌పూర్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో భారత్.. సౌతాఫ్రికాకు బ్యాటింగ్ అప్పగించింది. ఇక ఈ మ్యాచ్ కోసం తుది జట్టులో టీమిండియా ఎలాంటి మార్పులు చేయలేదు. మరోవైపు సౌతాఫ్రికా మాత్రం ఏకంగా మూడు మార్పులతో ఆడుతోంది. తొలి టీ20లో గెలిచిన భారత్.. ప్రస్తుతం సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో ఉంది. సౌతాఫ్రికాతో జరుగుతున్న రెండో టీ20లో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ టాస్ గెలిచి తొలుత బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో సౌతాఫ్రికా ఫస్ట్ బ్యాటింగ్ చేయాల్సి వచ్చింది. ఇక ఈ మ్యాచ్ కోసం దక్షిణాఫ్రికా ఏకంగా మూడు మార్పులతో బరిలోకి దిగింది. మరోవైపు భారత్ మాత్రం సేమ్ టీమ్‌తో ఆడుతోంది. ముల్లాన్‌పూర్ వేదికగా ఈ మ్యాచ్ జరుగుతోంది. ఇప్పటికే జరిగిన తొలి టీ20లో భారత్ జయకేతనం ఎగురువేసింది. సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. ఇక టాస్ సందర్భంగా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. రెండో ఇన్నింగ్స్ సమయంలో మంచు ప్రభావం ఎక్కువగా ఉంటుందనే ఉద్దేశంతో తొలుత బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నట్లు చెప్పాడు. ఇక తొలి టీ20లో సౌతాఫ్రికా చిత్తుగా ఓడిపోయింది. భారత్ నిర్దేశించిన 176 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో 74 పరుగులకే కుప్పకూలింది. దీంతో రెండో మ్యాచ్‌లో ఎలాగైనా గెలవాలనే లక్ష్యంతో భారీ మార్పులతో బరిలోకి దిగింది. ఏకంగా ముగ్గురు ఆటగాళ్లను మార్చింది. ట్రిస్టన్ స్టబ్స్, కేశవ్ మహారాజ్, అన్రిచ్ నోర్జేల ప్లేసులో రీజా హెండ్రిక్స్, లిండే, బార్ట్‌మన్‌లు తుది జట్టులోకి వచ్చారు.మరోవైపు భారత్ మాత్రం తుది జట్టులో ఎలాంటి మార్పుల్లేకుండా బరిలోకి దిగింది. దీంతో సూర్యకుమార్ యాదవ్ మరోసారి బెంచ్‌కే పరిమితం అయ్యాడు. ప్రధాన వికెట్ కీపర్‌గా జితేశ్ శర్మ తుది జట్టులోకి వచ్చాడు. సంజూ శాంసన్, వాషింగ్టన్ సుందర్, హర్షిత్ రాణా, కుల్‌దీప్ యాదవ్‌లకు ప్లేయింగ్ లెవెన్‌లో చోటు దక్కలేదు.

భారత్..

అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్, సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), తిలక్ వర్మ, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్.

సౌతాఫ్రికా..

రీజా హెండ్రిక్స్, క్వింటన్ డికాక్ (వికెట్ కీపర్), ఎయిడెన్ మార్‌క్రమ్ (కెప్టెన్), డివాల్డ్ బ్రెవిస్, డేవిడ్ మిల్లర్, డొనోవన్ ఫెరీరా, జార్జ్ లిండే, మార్కో జాన్సెన్, లూథో సిపమ్లా, లుంగి ఎంగిడి, ఒట్నీల్ బార్ట్‌మాన్.

# క్రికెట్ కంటే దేన్నీ ఎక్కువగా ప్రేమించలేదు



వ్యక్తిగత జీవితంలో కష్టకాలం ఎదుర్కొన్న స్మృతి మంధాన, క్రికెట్‌పైనే పూర్తి దృష్టి సారించింది. పెళ్లి రద్దు తర్వాత తొలిసారి బహిరంగంగా కనిపించిన ఆమె, దేశం కోసం ఆడటమే తన లక్ష్యమని తెలిపింది. శ్రీలంకతో టీ20 సిరీస్‌కు వైస్ కెప్టెన్‌గా ఎంపికైన స్మృతి, జట్టులో వాదోపవాదాలు సహజమని, అవి విజయానికి దోహదపడతాయని పేర్కొంది. సంగీత దర్శకుడు పలాష్ ముచ్చల్‌తో నవంబర్ 23న స్మృతి పెళ్లి జరగాల్సి ఉండగా అనివార్య కారణాలతో ఆగిపోయి, ఆ తర్వాత రద్దయింది. స్మృతి మంధాన గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. వన్డే వరల్డ్ కప్ మొదలు, పెళ్లి వాయిదా వరకు ఆమెకు సంబంధించిన ప్రతీదీ సెన్సేషనల్ అయింది. అయితే, పెళ్లి ట్రామా నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న ఆమె.. తొలిసారి పబ్లిక్ అప్పీయరెన్స్‌లోకి వచ్చి క్రికెట్ కంటే దేన్నీ ఎక్కువగా ప్రేమించలేదు అని చెప్పింది. మహిళల ప్రపంచకప్ గెలుపులో కీలక పాత్ర పోషించిన స్మృతి మంధాన గత నెలలో వ్యక్తిగత జీవితం కారణంగా కష్టకాలాన్ని ఎదుర్కొన్నా, ఇప్పుడు మళ్లీ పూర్తిగా క్రికెట్‌పైనే ఫోకస్ పెట్టిందని స్పష్టంగా చెప్పింది. డిసెంబర్ 21 నుంచి శ్రీలంకతో ప్రారంభమయ్యే టీ20 సిరీస్‌కు వైస్ కెప్టెన్‌గా ఎంపికైన స్మృతి, హర్మన్‌ప్రీత్ కౌర్‌తో కలిసి ఒక ఈవెంట్‌లో పాల్గొంది. పలాష్ ముచ్చల్‌తో పెళ్లి రద్దు చేసిన తర్వాత ఇదే తొలి పబ్లిక్ అప్పియరెన్స్. “నిజం చెప్పాలంటే, నాకు క్రికెట్ కంటే ఎక్కువగా ఇష్టమైన మరోదీ లేదు. ఇండియా జెర్సీ వేసుకున్నప్పుడు మనస్సులో ఇతర ఆలోచనలు ఉండవు. దేశం కోసం మ్యాచ్ గెలిపించాలన్న కోరికే ఉంటుంది.” అలాగే జట్టులో తలెత్తే భేదాభిప్రాయాల గురించి మాట్లాడుతూ “అది ఇష్యూ కాదు. మనందరం గెలవాలని భావిస్తాం. వాదోపవాదాలు లేకపోతే ప్యాషన్ లేనట్టే. అవి కూడా ఉండాలి, అవే మైదానంలో విజయానికి దారితీస్తాయి.” అని చెప్పింది. స్మృతి మంధాన నవంబర్ 23న సంగీత దర్శకుడు పలాష్ ముచ్ఛల్‌ని పెళ్లి చేసుకోవాల్సి ఉంది. కానీ తండ్రి అనారోగ్యం కారణంగా పెళ్లి వాయిదా పడింది. తరువాత డిసెంబర్ 7న ఇద్దరూ పెళ్లిని రద్దు చేస్తున్నట్టు అధికారికంగా ప్రకటించారు. ఈ సమయంలో తమ వ్యక్తిగత ప్రైవసీకి భంగం కలిగొంచద్దు అంటూ అభిమానులను కోరింది. పెళ్లి రద్దు చేసుకున్న రెండు రోజులకే ఆమె తిరిగి బ్యాట్ పట్టుకుని ప్రాక్టీస్ చేసింది. శ్రీలంకతో సిరీస్ నేపథ్యంలో తిరిగి జట్టులోకి రావాలని నిర్ణయించుకున్న స్మృతి మంధాన ప్రాక్టీస్ మొదలుపెట్టింది. ఆ ఫొటోని తన సోదరుడు సోషల్ మీడియా ద్వారా పంచుకున్నాడు. పెళ్లి రద్దు విషయంలో స్మృతి మంధానకు మద్దతుగా జెమిమా రోడ్రిగ్స్ అండగా నిలిచింది. ఆమెకు సపోర్ట్‌గా సోషల్ మీడియాలో పోస్టులు కూడా చేసింది.

# లైన్ దాటకూడదంటూ ఏబీ డివిలియర్స్ వ్యాఖ్యలు

టీమిండియా హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ వన్డేల్లో ఫిక్స్‌డ్ బ్యాటింగ్ ఆర్డర్‌ను వ్యతిరేకిస్తూ, పరిస్థితులకు అనుగుణంగా ఆటగాళ్లను పంపాలని సూచిస్తున్నాడు. ఈ విధానంపై ఏబీ డివిలియర్స్ కొంతవరకు అంగీకరిస్తూనే, మితిమీరిన ప్రయోగాలు ఆటగాళ్లలో గందరగోళం సృష్టిస్తాయని హెచ్చరించాడు. టీ20లో టీమిండియా స్థిరత్వాన్ని మాత్రం డివిలియర్స్ ప్రశంసించాడు. భారత్ గత 31 టీ 20 మ్యాచ్‌లలో 27 విజయాలు సాధించింది. దాంతో టీమిండియా టీ 20 ప్రదర్శనను ఏబీ డివిలియర్స్ ప్రశంసించాడు. టీమిండియా హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గౌతమ్ గంభీర్ తీసుకొస్తున్న మార్పులపై ప్రపంచ క్రికెట్‌లో చర్చ కొనసాగుతోంది. వన్డేల్లో ఫిక్స్‌డ్ బ్యాటింగ్ ఆర్డర్ అన్నదే లేదని, ప్రత్యేకంగా మిడిల్ ఆర్డర్‌లో పరిస్థితులకు అనుగుణంగా ఆటగాళ్లను పంపించాలని గంభీర్ అన్నాడు. కొన్ని మ్యాచ్‌లు తన ప్లాన్ వల్ల చేతిలో నుంచి జారిపోయినా, ఈ విధానాన్ని మార్చే ఆలోచన లేదని గంభీర్ స్పష్టం చేశాడు. ఈ వ్యాఖ్యలపై దక్షిణాఫ్రికా మాజీ దిగ్గజం ఏబీ డివిలియర్స్ స్పందించాడు. గంభీర్ అన్నదానితో పూర్తిగా ఏకీభావం కలిగినట్టు కాకపోయినా, ఆయన ప్లాన్‌లో “ఫైన్ లైన్” ఉందని సూచించాడు. “కొంతవరకు నేను అంగీకరిస్తాను. వన్డేల్లో ఫ్లోటింగ్ బ్యాటింగ్ లైనప్ నాకు ఎప్పుడూ నచ్చుతుంది. కానీ ఎక్కువగా ప్రయోగాలు చేస్తే ప్లేయర్ల రోల్స్ గందరగోళం అవుతాయి. టాప్ 3, మిడిలార్డర్ 4-6, తర్వాత టెయిలెండర్స్.. ఇవి మూడు వేర్వేరు సెగ్మెంట్లు. పరిస్థితులకు తగ్గట్టు లెఫ్టఉ రైట్ కాంబినేషన్‌లతో ఆడొచ్చు. కానీ ఆ లైన్ దాటకూడదు” అని తన యూట్యూబ్ ఛానల్‌లో వివరించాడు. ఇక టీ20లో ఇండియా చూపుతున్న స్థిరత్వం మాత్రం డివిలియర్స్‌ను బాగా ఆకట్టుకున్నది. టీ20లో కూడా గంభీర్ ఇదే ఫ్లోటింగ్ ఆర్డర్ ఫార్మాట్‌ను ఉపయోగిస్తున్నాడు. “చివరి 31 మ్యాచ్‌ల్లో 27 విజయాలు.. అది అద్భుతం. టీ20 అంత అనిశ్చితి ఉన్న ఫార్మాట్. అలాంటప్పుడు ఇలాంటి కన్సిస్టెన్సీ అంటే ఇండియన్ క్రికెట్‌లో ఉన్న డెప్త్‌కు నిదర్శనం” అని డివిలియర్స్ ప్రశంసించాడు. ఇటీవల దక్షిణాఫ్రికాపై 2-1తో వన్డే సిరీస్ గెలిచిన తర్వాత గంభీర్ మరోసారి తన విధానాన్ని స్పష్టం చేశాడు. ఓపెనింగ్ జోడీ తప్ప వన్డేల్లో ఎవరికీ ప్రత్యేకమైన బ్యాటింగ్ నంబర్ అవసరం లేదని తెలిపాడు. “వన్డేల్లో మీరు ఏ టెంప్లేట్‌తో ఆడాలనుకుంటున్నారో అది ముఖ్యమైనది. వైట్ బాల్ క్రికెట్‌లో బ్యాటింగ్ ఆర్డర్‌లు చాలా ఓవర్‌రేటెడ్.. ఓపెనర్లు మాత్రం ఫిక్స్ కావాలి” అని గంభీర్ అన్నాడు. గౌతమ్ గంభీర్ టెస్టుల్లో కూడా ఇలానే బ్యాటింగ్ ఆర్డర్‌లో ప్రయోగాలు చేసి విఫలమయ్యాడు. ముఖ్యంగా వాషింగ్టన్ సుందర్‌ని ఒక మ్యాచ్‌లో టాప్ 3లో ఆడించి, మరో మ్యాచ్‌లో ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కి పంపాడు. అతను వరకు సక్సెస్ అయినా.. మిగతా బ్యాటర్లు మాత్రం ఫెయిల్ అయ్యి టెస్టు మ్యాచ్‌లు ఓడిన సందర్భాలు కూడా ఉన్నాయి.



# RCB హోం గ్రౌండ్ చిన్నస్వామి స్టేడియంలో మళ్లీ ఐపీఎల్ మ్యాచ్‌లు?



చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లు మళ్లీ జరిగేలా వెంకటేశ్ ప్రసాద్ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఆర్సీబీ విజయం తర్వాత జరిగిన తొక్కిసలాటతో మ్యాచ్‌లు రద్దయ్యాయి. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను కలిసి మ్యాచ్‌లు నిర్వహించాలని కోరారు. క్యాబినెట్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటామని శివకుమార్ తెలిపారు. బెంగళూరు నుంచే మ్యాచ్‌లు జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఇవాళ జరిగే క్యాబినెట్ మీటింగ్‌లో చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లపై ఒక క్లారిటీ రానుంది. టీమిండియా మాజీ క్రికెటర్ వెంకటేశ్ ప్రసాద్ కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు అయిన తర్వాత చిన్నస్వామి స్టేడియంపై దృష్టి పెట్టాడు. ఐపీఎల్ చరిత్రలో తొలిసారి టైటిల్ విజేతగా ఆర్సీబీ నిలిచిన తర్వాత జరిగిన తొక్కిసలాట ఘటనతో చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు రద్దయిన విషయం తెలిసిందే. అయితే, ఐపీఎల్ తమకు దూరం కాకూడదు అన్న లక్ష్యంతో వెంకటేశ్ ప్రసాద్ ఈ విషయాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాడు. చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ మ్యాచ్‌లు నిర్వహించాలంటూ కర్ణాటక ప్రభుత్వాన్ని కలిశాడు. కర్ణాటక రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌ను వెంకటేశ్ ప్రసాద్ ప్రత్యేకంగా కలిశాడు. మ్యాచ్‌లు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరాడు. అయితే, మ్యాచ్‌లను అనుమతించాలా లేదా అన్న తుది నిర్ణయం గురువారం జరిగే క్యాబినెట్ సమావేశంలో తీసుకుంటామని డీకే శివకుమార్ తెలిపారు. “మేము చిన్నస్వామి స్టేడియంలో క్రికెట్ మ్యాచ్‌లు ఆపాలని అనుకోవడం లేదు. కానీ భారీ జనసందోహాన్ని ఎలా నియంత్రించాలి, మైఖేల్ డి కున్హా కమిటీ సూచనలు దశలవారీగా ఎలా అమలు చేయాలి అన్నదానిపై ఆలోచించాలి. ప్రభుత్వం, అభిమానుల ప్రతిష్టకి ముప్పు రాకుండా క్రికెట్‌కి పూర్తి మద్దతు ఇస్తుంది. ఐపీఎల్ సహా ఏ మ్యాచ్‌లనూ బెంగళూరు వెలుపలకు మార్చనివ్వం. ప్రభుత్వం కొత్త స్టేడియాలు నిర్మించడానికి కూడా ముందుకొచ్చింది. వెంకటేష్ ప్రసాద్, జవగల్ శ్రీనాథ్, అనిల్ కుంబ్లే బృందానికి శుభాకాంక్షలు” అని శివకుమార్ చెప్పారు. వెంకటేష్ ప్రసాద్ కూడా ఈ భేటీ చాలా సానుకూలంగా, ప్రయోజనకరంగా జరిగింది అని పేర్కొన్నారు. చిన్నస్వామి స్టేడియానికి ఐపీఎల్, ఇంటర్నేషనల్ మ్యాచ్‌లను తిరిగి తెచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జూన్ 4న ఆర్సీబీ విజయోత్సాహంలో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందిన తరువాత చిన్నస్వామి స్టేడియంలో ప్రధాన మ్యాచ్‌లు జరగలేదు. అంతేగాక, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్‌లో ట్రెజరర్, కార్యదర్శి రాజీనామాతో ఏర్పడిన పరిపాలనా సమస్యల కారణంగా 2025 మహిళల వన్డే ప్రపంచకప్ ఫైనల్ సహా ఐదు మ్యాచ్‌లను కూడా బెంగళూరు నుంచి ఇతర స్టేడియానికి తరలించాల్సిన పరిస్థితి ఎదురైంది. వెంకటేశ్ ప్రసాద్ అధ్యక్షుడు అయిన తర్వాత మళ్లీ చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు జరుగుతాయన్న ఆశ అందరిలోనూ వచ్చింది.

# ఫ్రాంచైజీల కళ్లన్నీ ఈ ఐదుమందిపైనే..!

ఐపీఎల్ 2026 మినీ వేలం కోసం ఫ్రాంఛైజీలు సిద్ధమయ్యాడు. కేకేఆర్, సీఎస్కే లాంటి జట్లు.. భారీ పర్స్‌తో వేలంలోకి వస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఆ జట్లు ఎవరిని తీసుకుంటాయనేది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా కామెరూన్ గ్రీన్, రవి బిష్ణోయ్, మతీశ పథిరాన, వెంకటేశ్ అయ్యర్, లియామ్ లివింగ్ స్టోన్ లాంటి ప్లేయర్లకు భారీ డిమాండ్ ఉండే అవకాశం ఉందనే విశ్లేషణలు ఉన్నాయి. ఐపీఎల్ 2026 వేలం మరో ఆరు రోజుల్లో జరగనుంది. డిసెంబర్ 16న అబుదాబీ వేదికగా ఈ వేలం జరగనుంది. ఈ వేలం కోసం మొత్తంగా 359 మంది ప్లేయర్లు షార్ట్ లిస్ట్ అయ్యారు. ఇందులో ప్రధానమైన ఆటగాళ్ల కోసం ఫ్రాంఛైజీలు ఫోకస్ చేశాయి. అయితే ప్రస్తుతం వేలంలోకి రానున్న ఆటగాళ్లలో ఏయే ఆటగాళ్లకు ఎక్కువ డిమాండ్ ఉండే అవకాశం ఉందో ఇప్పుడు చూద్దాం..

కామెరూన్ గ్రీన్ ..


ఆస్ట్రేలియా యంగ్ ఆల్‌రౌండర్ ఐపీఎల్ 2026 వేలంలో అత్యధిక ధర పలికే ఆటగాడిగా నిలిచే అవకాశం ఉంది. గాయం కారణంగా గత సీజన్‌కు అతడు దూరమయ్యాడు. అయితే ఈ ఏడాది అతడు టీ20 క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్నాడు. ఐపీఎల్ 2024లో గ్రీన్ 255 పరుగులు చేయడంతో పాటు 10 వికెట్లు తీశాడు. అతడు ఈజీగా రూ.20 కోట్లకుపైగా ధర పలికే అవకాశం ఉంది. కోల్‌కతా నైట్ రైడర్స్ లేదా చెన్నై సూపర్ కింగ్స్ అతడి కోసం గట్టిగా ప్రయత్నించే అవకాశం ఉంది.

మతీశ పథిరాన..

చెన్నై సూపర్ కింగ్స్ పథిరానను విడుదల చేస్తుందని ఎవరూ అనుకోలేదు. కానీ ఆశ్చర్యకరంగా ఆ ఫ్రాంచైజీ ఈ శ్రీలంక పేసర్‌ను రిలీజ్ చేసింది. యార్కర్ కింగ్‌గా పేరు సంపాదించిన అతడు కూడా వేలంలో భారీ ధర పలికే అవకాశం ఉంది.

రవి బిష్ణోయ్..

లెగ్ స్పిన్నర్, భారత్‌కు చెందిన రవి బిష్ణోయ్‌కు కూడా భారీ డిమాండ్ ఉండే అవకాశం ఉంది. లక్నో సూపర్ జెయింట్స్ అతడిని విడుదల చేసింది. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో పాటు,



చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ అతడిని దక్కించుకునే అవకాశం ఉంది.

వెంకటేష్ అయ్యర్ & పృథ్వీ..

భారత్‌కు చెందిన వెంకటేశ్ అయ్యర్, పృథ్వీషా కూడా ఫ్రాంఛైజీలను ఆకర్షించే అవకాశం ఉంది. గత సీజన్‌లో భారీ ధరకు దక్కించుకున్న తర్వాత కేకేఆర్ అయ్యర్‌ను విడుదల చేసింది. మరోవైపు గత సీజన్‌లో అన్‌సోల్డ్‌గా మిగిలిన పృథ్వీషా ప్రస్తుతం సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. వీరిద్దరూ మంచి ధర పలుకుతారనే అంచనాలు ఉన్నాయి.

లియామ్ లివింగ్‌స్టోన్..

గతేడాది ఆర్సీబీ తరఫున ఆడిన లియామ్ లివింగ్‌స్టోన్.. ఈసారి వేలంలోకి వ్చచాడు. బౌలింగ్ చేసే సామర్థ్యంతో పాటు ఫినిషర్‌గానే రాణించే అతడికి భారీ డిమాండ్ ఉండొచ్చు!




## అన్నవాళ్లకి ఇదే నా సమాధానం

సీనియర్ నటి ప్రగతి 50 ఏళ్ల వయసులోనూ పవర్ లిఫ్టింగ్‌లో సత్తా చాటుతున్నారు. ఏషియన్ గేమ్స్ లో నాలుగు పతకాలు సాధించి, విమర్శకులకు సమాధానమిచ్చారు. ‘3 రోజెస్‘ ఈవెంట్ లో ఆమె మాట్లాడుతూ ఎమోషనల్ అయ్యారు. సినిమాలను ఎప్పటికీ వదలనని, తన జీవితానికి సినిమానే కారణమని తెలిపారు. ఈ వయసులో జిమ్‌కు వెళ్లడం అవసరమా అని అడిగిన వారికి, తన విజయంతోనే సమాధానం చెప్పానని అన్నారు. తన గౌరవాన్ని సినీ పరిశ్రమలోని మహిళా కళాకారులందరికీ అంకితం చేస్తున్నట్లు తెలిపారు. సీనియర్ నటి ప్రగతి పవర్ లిఫ్టింగ్ లో సత్తా చాటుతున్న సంగతి తెలిసిందే. ఇటీవల టర్కీలో జరిగిన ఏషియన్ ఓపెన్ అండ్ మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్-2025లో ఇండియా తరపున ఏకంగా నాలుగు పతకాలు సాధించారు. ఒక గోల్డ్ మెడల్, మూడు సిల్వర్ మెడల్స్ గెలుచుకున్నారు. 50 ఏళ్ల వయసులో ఆమె ఈ ఘనత సాధించినందుకు అందరూ ప్రశంసిస్తున్నారు. అయితే జిమ్ లో వర్కౌట్స్ చేస్తుంటే ఈ వయసులో అవసరమా అని విమర్శించారని ప్రగతి తెలిపారు. వారందరికీ ఈ మెడల్స్ తో సమాధానమిచ్చానని అనుకుంటున్నానని ఎమోషనల్ అయ్యారు.‘3 రోజెస్‘ వెబ్ సిరీస్ సీజన్-2 ప్రీ రిలీజ్ ఈవెంట్ లో ప్రగతి పాల్గొన్నారు. పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ లో అద్భుతమైన ప్రతిభ కనబరిచినందుకు ఈ సందర్భంగా ఆమెను సత్కరించారు. ప్రగతి మాట్లాడుతూ.. “అటెన్షన్ చాలా ఎక్కువగా ఉంది.. అందుకని టెన్షన్ గా ఉంది. కొంచెం మాట అటు ఇటు తడబడితే దయచేసి క్షమించండి. నేను మీ మనిషిని.. మీ ఆర్టిస్ట్ ని. ఎన్నో ఏళ్లుగా అమ్మగా ఉన్నాను. మాట ఏమన్నా దొర్లితే ప్లీజ్ క్షమించండి. ఇంత అటెన్షన్ ఎప్పుడు రాలేదు. నేను కొంచెం మీడియాకి దూరంగా ఉంటాను. పబ్లిక్ ఈవెంట్స్ కి దూరంగా ఉంటాను. మాట్లాడడానికి కొంచెం భయం. ఎందుకంటే నేను ఏమన్నా మాట్లాడితే మళ్ళీ నెక్స్ట్ రోజు ట్రోల్ అవుతానని భయం“ అని అన్నారు. “సినిమాలు మానేసి ఈవిడ పవర్ లిఫ్టింగ్ చేస్తుంది అనే కామెంట్స్ వస్తున్నాయి. నేను సినిమాలు ఎప్పటికీ మానలేను. సినిమాలు లేకపోతే నేను బతకలేను. సినిమానే ప్రగతి అనే పేరు ఇచ్చింది. నా పిల్లలు పెరిగింది.. నేను ఇంత దూరం



రావడానికి, నేను బ్రతకడానికి సినిమానే కారణం. నా ఇంటి రెంట్ దగ్గర నుంచి నా ఇల్లు కొనుక్కునే వరకు, ఈరోజు నేను అన్నం తింటున్నాను అంటే కూడా దానికి కారణం నా సినిమానే. కాబట్టి నా తుది శ్వాస వరకు నేను యాక్టింగ్ చేస్తూనే ఉంటాను. సెట్ లోనే పోతాను. నేను ఎప్పటికీ యాక్టింగ్ వదలను. గ్యాప్ ఇచ్చాను.. చిన్న గ్యాప్ వచ్చింది అంతే“ “నేను అనుకుంటున్న క్యారెక్టర్స్ నాకు రావట్లేదు. నేను అనుకుంటున్న పాత్రలు వాళ్ళకి ఇవ్వాలనిపించట్లేదు. అందుకని ఎక్కడో చిన్న ఒక మిస్‌అండర్స్టాండింగ్ లో ఒక చిన్న గ్యాప్ వచ్చింది. మళ్ళీ రేపటి నుంచే స్టార్ట్ అవుతోంది. ఒక తమిళ్ సినిమాలో విలన్ గా చేస్తున్నాను. సినిమా కోసం వెయిట్ చేసే క్రమంలో ఎక్కడైనా డిప్రెషన్ కి లోనవుతానేమో అని, ఆ ఎనర్జీని పవర్ లిఫ్టింగ్ కి టర్న్ చేశాను. ఈరోజు మన దేశం జెండా వేసుకుని సిల్వర్ పతకం మన ఇంటికి తెచ్చాను. ఏదో సరదాగా పెట్టాను. ఆ ఎనర్జీతో దేశానికే ఇంత పేరు తెచ్చానంటే, ఇదే ఎనర్జీకి సినిమాలో కరెక్ట్ క్యారెక్టర్ పడితే ఎలా ఉంటుందో“ “ప్రగతి మహావాదిగా అక్కడ నేను రెప్రెసెంట్ చేసినా, నేను నా సినిమా ఫ్యామిలీని రెప్రెసెంట్ చేశాననే అనుకుంటాను. అంత పెద్ద స్టేజ్ లో నేను ధైర్యంగా నిలబడగలిగాను అంటే, ఇక్కడ ఆల్రెడీ ఉన్న అనుభవంతో అయి ఉండొచ్చు. ఆ స్టేజ్ ఫియర్ లేకపోవడం అయి ఉండొచ్చు. డెఫినెట్ గా ఈ గౌరవం మొత్తం సినిమాకి చెందుతుంది. పవర్ లిఫ్టింగ్ స్టార్ట్ చేసినప్పుడు, ఈ వయసులో అవసరమా? అని చాలామంది కామెంట్స్ చేశారు. జిమ్ కి జిమ్ బట్టలే వేసుకోవాలండి. నేను చీర కట్టుకొని, చుడీదార్ వేసుకొని వర్కౌట్స్ చేయలేను. ఇంత దరిద్రంగా తిడుతున్నారే.. ఇంత అసహ్యంగా ఫీల్ అయ్యేలా చేస్తున్నారే, ఏమనా తప్పు చేస్తున్నానా? అని ఫస్ట్ నాకు డౌట్ వచ్చింది. ఎదిగిన కూతురు ఉంది.. ఆ పిల్ల కాలేజీ కి వెళ్తుంది. తనకి ఫ్రెండ్స్ ఉన్నారు అని ఆలోచించి బాధపడ్డా“ “ఆ బాధని ఆన్సర్ గా ఈరోజు అందరికీ ఇచ్చాను అనుకుంటున్నాను. ఎవడెవడైతే ఈ వయసులో అవసరమా? అని కామెంట్ చేసిన ప్రతి ఒక్కడికి ఇదే నా ఆన్సర్. ఏషియన్ గేమ్స్ లో నాకు వచ్చిన మెడల్ ని, సినిమా ఇండస్ట్రీకి సంబంధించిన ప్రతి ఒక్క లేడీ ఆర్టిస్ట్ కి నేను డెడికేట్ చేస్తున్నాను. మాట అనడం చాలా ఈజీ. ఒక అమ్మాయిని చూసినా, ఒక ఫోటో పెట్టినా చాలా ఈజీగా రాసేస్తారు. ఆలోచన ఉండదు. ఇంట్లో వాళ్ళకి ఒక ఫ్యామిలీ ఉంటుంది.. వాళ్ళకి పిల్లలు ఉంటారు.. వాళ్ళకి పరువు ఉంటుంది.. వాళ్ళకి బాధ ఉంటుంది అని ఆలోచించరు. ఏదో ఒక చైర్ ఉంది, బెంచ్ ఉంది, ఫర్నిచర్ ఉంది, ఒక ఆర్టిస్ట్ ఉంది అన్నట్లు భావించకండి. “మాకూ బాధ ఉంటుంది. దయచేసి కామెంట్ చేసే ముందు ఒక్క నిమిషం ఆలోచించండి. మన ఇంట్లో కూడా ఆడవాళ్ళు ఉన్నారు కదా అని ఆలోచించుకోండి ప్లీజ్. ఇది పేరు పేరున్న ప్రతి ఒక్క లేడీ ఆర్టిస్ట్ కి నేను చాలా గౌరవంగా తీసుకొచ్చిన గిఫ్ట్ అని చెప్పొచ్చు. మాకు ఏది ఇవ్వకపోయినా మర్యాద ఇవ్వండి. ప్లీజ్ మాకు రెస్పెక్ట్ ఇవ్వండి. సినీ ఇండస్ట్రీ నుంచి ఎవ్వరూ మీకు విష్ చేయలేదా? అని అడుగుతున్నారు. చాలా మెసేజెస్ వచ్చాయి. ఈ ఐదు రోజుల్లో మంచు లక్ష్మి గారు, బ్రహ్మానందం గారు విష్ చేశారు. నేనేమీ బాధ పడటం లేదు. నేను యాక్ట్ చేయని హీరో లేరు.. నేను యాక్ట్ చేయని హీరోయిన్ లేరు.. నేను వర్క్ చేయని పెద్ద పెద్ద డైరెక్టర్స్ లేరు. అలాగే చాలా పెద్ద ప్రొడక్షన్ హౌసెస్ లో కూడా చేశాను. కానీ నేనొక చిన్న నటిని. అయినా పర్వాలేదు. నేను రాఖచీ, మారుతి గార్లతో వర్క్ చేయలేదు. అయినా సరే నన్ను పిలిచి సత్కరించినందుకు నాకు మాటలు రావడం లేదు. అందుకు హృదయపూర్వకంగా థ్యాంక్స్ చెబుతున్నాను. నేను ఏదో సాధించాను అనే అనుభూతి ఇచ్చినందుకు, నాకు సపోర్టుగా నిలిచినందుకు థాంక్యూ“ అని ప్రగతి ఎమోషనల్ గా మాట్లాడారు.

## కమెడియన్ సత్యకి జోడీగా మిస్ యూనివర్స్ ఇండియా..

‘మత్తు వదలరా‘ డైరెక్టర్ రితేష్ రానా తెరకెక్కిస్తున్న లేటెస్ట్ మూవీ ‘జెట్లీ‘. మైత్రీ మూవీ మేకర్స్ సమర్పిస్తున్న ఈ చిత్రంలో కమెడియన్ సత్య హీరోగా నటిస్తున్నాడు. ఇందులో అతనికి మిస్ యూనివర్స్ ఇండియా-2024 నటిస్తోందని మేకర్స్ ప్రకటించారు. తాజాగా ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఇది ఆమెకు టాలీవుడ్ డెబ్యూ. యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, అజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ‘మత్తు వదలరా’, ‘మత్తు వదలరా 2’ సినిమాలతో అలరించిన డైరెక్టర్ రితేష్ రానా.. ఇప్పుడు ‘జెట్లీ’ అనే చిత్రాన్ని రెడీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో కమెడియన్ సత్య హీరోగా నటిస్తున్నారు. క్లాప్ ఎంటర్టైన్మెంట్ & మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్స్ పై ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇటీవలే ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించిన మేకర్స్.. చిల్డ్రన్స్ డే సందర్భంగా సత్య ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. తాజాగా హీరోయిన్




లుక్ ని కూడా విడుదల చేశారు.‘జెట్లీ’ సినిమాతో మిస్ యూనివర్స్ ఇండియా రియా సింఘా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తోంది. ఇందులో ఆమె సత్యకి జోడీగా శివానీ రాయ్ అనే పాత్రలో కనిపించనుంది. డిసెంబర్ 10న రియా బర్త్ డే స్పెషల్ గా చిత్ర బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేశారు. “యూనివర్సల్ తెలుగు సినిమాలో మిస్ యూనివర్స్ ఇండియా“ అని పేర్కొన్నారు. ఇందులో ఆమె చేతిలో గన్ పట్టుకొని, ఏజెంట్ లుక్ లో కనిపిస్తోంది. ఓవైపు గ్లామరస్ గా ఉంటూనే, మరోవైపు తనలోని యాక్షన్ మోడ్ ని చూపిస్తోంది. ఈ పోస్టర్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. గతంలో ఎందరో మిస్ ఇండియాలు, మిస్ యూనివర్స్ లు, మిస్ వరల్డ్ లు హీరోయిన్లుగా సినీ ఇండస్ట్రీలో అడుగుపెట్టారు. వారిలో చాలామంది ఇండస్ట్రీలో రాణించారు. ఇప్పుడు రియా సింఘా కూడా హీరోయిన్ గా అదృష్టాన్ని పరీక్షించుకోడానికి వస్తోంది. గుజరాత్‌కు చెందిన రియా.. 18 ఏళ్ల వయసులోనే మిస్ యూనివర్స్ ఇండియా- 2024 టైటిల్ గెలుచుకుంది. ‘మిస్ టీన్ గుజరాత్’, ‘మిస్ టీన్ ఎర్త్’ కిరీటాలు కూడా దక్కించుకుంది. మిస్ టీన్ గుజరాత్ టైటిల్ గెలుచుకున్న తొలి గుజరాతీ అమ్మాయి రియానే. ‘మిస్ యూనివర్స్-2024’ పోటీల్లో టాప్-30లో నిలిచింది. నటిగా ఆమె జర్నీ ఎలా సాగుతుందో చూడాలి. రితేష్ రానా మార్క్ యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా ‘జెట్లీ’ సినిమా రూపొందుతోంది. తనదైన శైలిలో థ్రిల్స్, ట్విస్టులు, హై-వోల్టేజ్ హ్యూమర్.. ఇలా అన్ని అంశాలు కలబోసి పర్ఫెక్ట్ ఎంటర్టైనర్ రెడీ చేస్తున్నారు. సత్య ఈ మూవీలో ఒక క్రేజీ క్యారక్టర్ లో, అన్‌ప్రిడిక్టబుల్ అవతార్ లో కనిపించబోతున్నారు. రియా సింఘాతో పాటుగా వెన్నెల కిషోర్, అజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. రితేష్ రానా గత సినిమాలకు పని చేసిన కోర్ టెక్నికల్ టీం ఈ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు.‘జెట్లీ’ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ సమర్పణలో క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ పై చెర్రీ, హేమలత పెద్దమల్లు నిర్మిస్తున్నారు. రితేష్ రానా & జయేంద్ర ఎరోలా కథ - స్క్రీన్‌ప్లే సమకూరుస్తున్నారు. కాల భైరవ సంగీతం అందిస్తుండగా.. సురేష్ సారంగం సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్నారు. నార్ని శ్రీనివాస్ ప్రొడక్షన్ డిజైనర్ గా, కార్తీక శ్రీనివాస్ ఎడిటర్ గా వర్క్ చేస్తున్నారు. వింగ్ చున్ అంజి యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు.

## ‘అఖండ 2’ బుకింగ్స్ ఓపెన్..

నందమూరి బాలకృష్ణ ‘అఖండ 2: తాండవం‘ డిసెంబర్ 12న విడుదల కానుంది. అభిమానులు ఇప్పుడు ఈ మాస్ ఫీస్ట్ కోసం సిద్ధమవుతున్నారు. ఆలస్యంగానైనా, తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల నుంచి టికెట్ రేట్స్ పెంపునకు గ్రీన్ సిగ్నల్ రావడంతో బుకింగ్స్ తెరుచుకున్నాయి. డిసెంబర్ 11న రాత్రి ప్రీమియర్ షో వేసేందుకు కూడా అనుమతి లభించింది. తెలంగాణలో అదనపు టికెట్ ఆదాయంలో కొంత మొత్తం మూవీ ఆర్టిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు వెళ్తుందని జీవోలో పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ నటించిన ‘అఖండ 2: తాండవం’ చిత్రం డిసెంబర్ 12న విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఒక రోజు ముందుగా ప్రీమియర్ షోలు వేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే రేపు రిలీజ్ పెట్టుకొని ఇంకా పూర్తి స్థాయిలో బుకింగ్స్ ఓపెన్ చేయకపోవడంపై అభిమానులు అసహనం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్ర ప్రభుత్వాల



నుంచి మరోసారి టికెట్ రేట్స్ హైక్ రావడంతో, తాజాగా అన్ని ఏరియాలలో బుకింగ్స్ ఓపెన్ అయ్యాయి.‘అఖండ 2’ సినిమాని డిసెంబర్ 5వ తేదీన విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అదనపు రేట్లు తెచ్చుకున్నారు. అయితే ఊహించని పరిణామాల మధ్య ఈ చిత్రం వాయిదా పడింది. దీంతో స్పెషల్ రేట్లపై మళ్లీ కొత్త జీవోలు జారీ చేయాల్సిన అవసరం ఏర్పడింది. ముందుగా ఏపీలో కొత్త జీవో రావడంతో, అడ్వాన్స్ బుకింగ్స్ ఓపెన్ చేశారు. తాజాగా తెలంగాణ ప్రభుత్వం కూడా టికెట్ ధరల పెంపునకు, ప్రీమియర్ షోలకి అనుమతిస్తూ, మరో జీవో జారీ చేసింది. తెలంగాణలో సింగిల్ స్క్రీన్స్‌లో రూ.50 (జీఎస్టీతో కలిపి), మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 (జీఎస్టీతో కలిపి) చొప్పున అదనంగా పెంచుకొనేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఈ స్పెషల్ రేట్లు ఈ నెల 12 నుంచి 14 వరకూ అమల్లో ఉంటాయి. డిసెంబరు 11న రాత్రి 8 గంటలకు ప్రీమియర్ షో వేసుకోడానికి పర్మిషన్ ఇచ్చింది. దీనికి టికెట్ ధర జీఎస్టీతో కలిపి రూ.600 పెంచుకోడానికి వెసులుబాటు కల్పించింది. అదనపు రేట్ల ద్వారా వచ్చిన ఆదాయంలో 20 శాతం మూవీ ఆర్టిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అకౌంట్ కు వెళ్తుందని జీవోలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ లో సింగిల్ స్క్రీన్స్‌లో రూ.75 (జీఎస్టీతో కలిపి), మల్టీప్లెక్స్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి) టికెట్ రేట్లు పెంచుకోడానికి పర్మిషన్ వచ్చింది. డిసెంబర్ 12 నుంచి పది రోజుల పాటు ఈ ధరలు అమల్లో ఉంటాయి. అలానే డిసెంబరు 11న రాత్రి ప్రీమియర్ షో టికెట్ రేటు జీఎస్టీతో కలిపి రూ.600 పెంచుకోడానికి ప్రభుత్వ అనుమతిచ్చింది.

## మీరు తిట్టకపోతే నేను ‘ది రాజాసాబ్’ తీసేవాడిని కాదు



‘3 రోజెస్ సీజన్ 2’ వెబ్‌సిరీస్ ప్రీ రిలీజ్ ఈవెంట్ డైరెక్టర్ మారుతి ట్రోలర్స్ కి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తనని ట్రోల్ చేయడం వల్లనే ‘ది రాజాసాబ్‘ సినిమా తీసే స్థాయికి ఎదిగానని అన్నారు. ట్రోల్స్ ను పాజిటివ్ ఎనర్జీగా మార్చుకుని ముందుకు సాగాలని, అప్పుడే నటి ప్రగతి మాదిరిగా గోల్డ్ మెడల్స్ సాధించవచ్చని పేర్కొన్నారు. రాజాసాబ్ నుంచి గ్యాప్ లేకుండా అప్డేట్లు రాబోతున్నాయని తెలిపారు. ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా ‘ది రాజాసాబ్‘. ఇది మారుతి కెరీర్ లో అతి పెద్ద మూవీ. ఇప్పటి వరకూ చిన్న, మీడియం రేంజ్ బడ్జెట్ సినిమాలే తీసిన ఆయన.. ఇప్పుడు ఏకంగా వందల కోట్ల ప్రాజెక్ట్ ని డీల్ చేస్తున్నారు. గతంలో మారుతి ఒక బూతు డైరెక్టర్ అని, డబుల్ మీనింగ్ చిత్రాలు తీస్తాడని తెగ ట్రోల్ చేసేవారు. అయితే ట్రోల్స్ లేకపోయి ఉంటే తాను రాజాసాబ్ లాంటి సినిమా తీసేవాడిని కాదని అంటున్నారు మారుతి. ఎవరైనా తిడితే చేస్తే, దాన్ని పాజిటివ్ ఎనర్జీగా మార్చుకుని ముందుకెళ్లాలని చెబుతున్నాడు.‘ 3 రోజెస్ సీజన్ 2 ’ వెబ్‌సిరీస్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ను బుధవారం సాయంత్రం హైదరాబాద్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతీ మాట్లాడుతూ.. “చాలా పనులు ఉన్నాయి. ఇక్కడ ఉన్నాను కానీ, నా బ్రెయిన్ అంతా ఎక్కడో ఉంది. అప్డేట్స్ అన్నీ వచ్చేస్తాయి. అభిమానులు అసలు ఏమి కంగారు పడొద్దు. ఇంకా దాచుకునేది ఏం లేదు. మీకు నేను గ్యాప్ ఇవ్వను“ అని ‘ది రాజాసాబ్‘ సినిమాని ఉద్దేశించి అన్నారు. “మూడేళ్ళ క్రితం కరోనా టైంలో ఒక చిన్న ఆలోచనలో నుంచి 3- రోజెస్ పుట్టింది. అరవింద్ గారికి ఫస్ట్ టైం 3 రోజెస్ గురించి చెప్పినప్పుడు చాలా బాగుంది అన్నారు. అప్పుడు దాని బాధ్యత రాఖచీ భుజాల మీద వేసుకున్నాడు. త్రీ రోజెస్ లో ముగ్గురు హీరోయిన్స్ అయితే, కనిపించని హీరో ఎస్కేఎన్. నిజంగా హీరోనే.. అందులో డౌటే లేదు. ఎందుకంటే ఒక షో సక్సెస్ఫుల్ గా రన్ అవ్వాలంటే, దాన్ని ఆడియన్స్ లోకి తీసుకెళ్ళాలి. ఈ వెబ్ సిరీస్ చూస్తుంటే ఒక సినిమా చూస్తున్నట్టు అనిపించింది. తక్కువ బడ్జెట్లో అంత క్వాలిటీగా తీశారు. సినిమాటోగ్రాఫర్, డైరెక్టర్ విజన్ ఎంత బాగుందనేది చాలా క్లియర్ కట్ గా తెలుస్తుంది. ఆహా టీం సక్సెస్ ఫుల్ గా ఈ షోని నిర్వహించింది“ “ముగ్గురు అమ్మాయిలకి మద్దతుగా ఇంకొక ఆరుగురు హీరోయిన్స్ వచ్చి నిలబడ్డారంటే, నిజంగా గ్రేట్. ఆ ఈ సీజన్ ని ఇంత బాగా క్వాలిటీగా రాసిన రవి, సందీప్ కి అభినందనలు. సందీప్ నిజంగా చాలా ఫ్యూచర్ ఉన్నోడు. రవి ఇప్పుడు ‘చెన్నై లవ్ స్టోరీ‘ సినిమా చేస్తున్నాడు. 3-రోజెస్ టీమ్ అందరికీ కంగ్రాట్స్ చెప్తున్నాను. ‘ప్రతిరోజు పండుగ‘ సినిమాలో ఒక చిన్న క్యారెక్టర్ చేసిన సూర్యని ఇవాళ హీరోగా చూడటం చాలా హ్యాపీగా ఉంది. తెలుగు అమ్మాయిలని ఎంకరేజ్ చేస్తామని అందరూ చెబుతుంటారు. ఎంకరేజ్ చేయడం అంటే ఇది. స్టేజ్ మీద ఇలా చూపించడం“ అని మారుతీ అన్నారు.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jagananna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com